క్లుప్తంగా

ఎస్పీని కలసిన మాజీ ఎమ్మెల్యే



ఎస్పీ అన్బురాజన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ

ఉరవకొండ: జిల్లా ఎస్పీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన అన్బురాజన్‌ను ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతపురంలోని ఎస్పీ కార్యాలయానికి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే పుష్పగుచ్ఛం అందజేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా పౌర్ణమి పూజలు



ఇస్రో ఇంజనీర్ ఈశ్వరి దంపతులను సత్కరించిన పీఠాధిపతి బషీర్ అహ్మద్

రాయదుర్గంటౌన్: పట్టణంలోని భంభంస్వామి ఆశ్రమంలో భంషేక్ అబ్దుల్‌స్వాముల జీవ సమాధికి పౌర్ణమి సందర్భంగా శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. ఆంధ్ర, కర్ణాటక నుంచి భక్తులు హాజరై మొక్కులు తీర్చుకున్నారు. పౌర్ణమి పూజలతోపాటు ప్రత్యేక ఫాతెహా పఠించారు. ఇస్రోలో ఇంజనీర్‌గా పనిచేస్తున్న ఈశ్వరి తన భర్తతో కలసి స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈశ్వరీ కుటుంబీకులు మండలంలోని గ్రామదట్ల గ్రామంతోపాటు పట్టణానికి చెందిన వారు కాగా ఉపాధిరీత్యా కర్ణాటకలోని మొలకాల్మూరులో స్థిరపడ్డారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి ఈశ్వరి దంపతులను ఘనంగా సత్కరించారు. చంద్రయాన్ 3 ప్రాజెక్ట్ విజయంలో భాగమైనందుకు ఆమెను అభినందించారు.

డీడీఈఓ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

రాయదుర్గంటౌన్: పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్కిల్‌హబ్ సెంటర్‌లో డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్(డీడీఈఓ) కోర్సులో ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆనంద్‌రాజ్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం వారు ఓ ప్రకటన విడుదల చేశారు. చదువుకుని ఖాళీగా ఉన్న నిరుద్యోగ యువతీయువకులకు ఉపాధి కల్పనే ధ్యేయంగా స్కిల్‌హబ్ సెంటర్ ఏర్పాటయిందన్నారు. డీడీఈఓ శిక్షణ మూడు నెల పాటు ఉంటుందని, అనంతరం ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఆసక్తి గల జిల్లాలోని యువతీ యువకులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అక్టోబర్ 5లోగా కోర్సు కోసం ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. వివరాల కోసం 9182920381 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

ఈ-కేవైసీ తప్పనిసరి



కొకుంట్ల ఆర్‌బీకేలో ఈ-కేవైసీ చేయిస్తున్న ఏఓ

ఉరవకొండ: పంట నమోదులో భాగంగా ఈ నెల 30లోగా ఈ-కేవైసీ చేయించుకోవాలని ఏఓ శుభకర్ సూచించారు. శుక్రవారం మండలంలోని కొకుంట్ల ఆర్‌బీకే కేంద్రంలో కొనసాగుతున్న ఈ-కేవైసీ కార్యక్రమాన్ని ఏఓ పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 30లోగా ఈ-కేవైసీ గడువు ముగుస్తుందని, ఇంకా పంట నమోదు చేయించుకోని రైతులు వెంటనే ఆర్‌బీకేలకు వెళ్లి చేయించాలన్నారు. అలాగే పప్పుశనగ విత్తనం కావాల్సిన రైతులు ఆర్‌బీకేల్లో పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌బీకే సిబ్బంది నీలిమ, ఆంజనేయులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

రాయదుర్గం రూరల్: 132 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా శనివారం ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకూ మండలంలో కరెంట్ సరాఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ బాలచందర్ తెలిపారు. మండల వాసులు సహకరించాలని శుక్రవారం ఆయన ఓ ప్రకటనలో కోరారు.

పంట సంజీవని పరికరాల పరిశీలన



రెయిన్ గన్‌లు పరిశీలిస్తున్న అధికారులు

విడపనకల్లు: మండలంలోని పాలికి గ్రామంలో శుక్రవారం ఉరవకొండ ఏడీఏ పద్మజ, ఏఓ పెన్నయ్య, డీఆర్సీ సెంటర్ పీడీ మద్దిలేటి పంట సంజీవని పరికరాలను పరిశీలించారు. కొంతమంది రైతుల వద్ద ఉన్న రెయిన్ గన్‌లు, ఆయిల్ ఇంజిన్లు, పైపులు పరిశీలించి, పరికరాలు పనికిరావని అధికారులు నిర్ధారించారు. ఈ మేరకుజిల్లా అధికారులకు నివేదిక పంపుతామన్నారు. కార్యక్రమంలో ఏఓ ప్రతాప్, ఏఈఓ ప్రసాదు, వీఏఏ రమేష్‌నాయక్, రైతులు పాల్గొన్నారు.

‘ఆరోగ్య సురక్ష’కు విశేష స్పందన

- ఇంటింటా పూర్తయిన సర్వే ప్రక్రియ
- నేటి నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు



ఉరవకొండలో పంచాయతీ కార్యదర్శులకు కిట్లు అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

రాయదుర్గం: రాయదుర్గం, ఉరవకొండ, కళ్యాణదుర్గం నియోజకవర్గాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ నెల 15 నుంచి ఇంటింటా వ్యాధులు గుర్తించేందుకు చేపట్టిన సర్వే ప్రక్రియ ఫలించింది. పేదలందరికీ పైసా ఖర్చు లేకుండా నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తలపెట్టిన ఈ బృహత్తర కార్యక్రమాన్ని అర్హులంతా సద్వినియోగం చేసుకుంటున్నారు.

నేటి నుంచి ప్రత్యేక వైద్య శిబిరాలు

అన్ని మండలాల్లో ఎంపిక చేసిన సచివాలయాల్లో శనివారం నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించేలా అధికారులు కసరత్తు మొదలుపెట్టారు. ఈ శిబిరాల్లో 162 రకాల మందులతో పాటు 18 రకాల శస్త్ర చికిత్సల పరికరాలు, 14 రకాల ఎమర్జెన్సీ కిట్లు అందుబాటులో ఉంచనున్నారు. ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి చికిత్సలు నిర్వహించి, కొన్ని టెస్టులు అక్కడే నిర్వహిస్తారు. పెద్ద చికిత్సలు అవసరమైతే ఆరోగ్య శ్రీ ద్వారా ప్రభుత్వ, కార్పొరేట్ వైద్య శాలల్లో ఉచిత చికిత్సలకు రెఫర్ చేస్తారు. ఇంటింటా సర్వే నిర్వహణ సమయంలో గుర్తించిన దీర్ఘకాల వ్యాధులు, గర్భిణులు, బాలింతలు, బరువులేని పిల్లలు, క్షయ, కుష్టు వ్యాధులు కలిగిన వారిపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నారు. సర్వేలో గుర్తించిన జబ్బులకు ఉచితంగా మందులు, కంటి పరీక్షలు, కళ్లద్దాలు, క్యాన్సర్ చికిత్సలు, కిడ్నీ వ్యాధులు వంటి దీర్ఘకాల జబ్బులను గుర్తించి వైద్యం అందించనున్నారు.

ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి



ప్రజారోగ్యం దృష్టిలో ఉంచుకుని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సీఎం జగన్ శ్రీకారం చుట్టారు. ఈ గొప్ప అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలి. దేశంలోనే ఇలాంటి సంస్కరణలు ఒక్క ఏపీలో మాత్రమే చూస్తున్నారు. జబ్బు ఏదైనా సరే నయం చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందన్నారు. ప్రజా అవసరాల మేరకు క్యాంపులు నిర్వహణ ఉండేలా అధికారులకు ఉత్తర్వులు జారీ చేశాం.

– కాపు రామచంద్రారెడ్డి, ప్రభుత్వ విప్

ఘనంగా మహాలయ పౌర్ణమి

రాయదుర్గం రూరల్: రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లోని ప్రజలు శుక్రవారం మహాలయ పౌర్ణమిని ఘనంగా నిర్వహించారు. భాద్రపద మాసంలో వచ్చే పౌర్ణమిని మహాలయ పౌర్ణమిగా , మాలపున్నమిగా జరుపుకోవడం ఆనవాయితీ. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి , జంతు బలులతో ప్రజలు మొక్కులు తీర్చుకున్నారు. కుటుంబసభ్యులతో కలిసి విందుభోజనాలు ఆరగించారు.

తప్పుడు ప్రచారాలకు దిగిన ముగ్గురిపై కేసు నమోదు

అనంతపురం క్రైం: న్యాయ వ్యవస్థ పట్ల అపనమ్మకం కలిగేలా, ప్రజాప్రతినిధులను, మహిళల్ని కించపరుస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై అనంతపురం పోలీసులు చర్యలకు ఉపక్రమించారు. ఈ మేరకు అనంతపురం నగరంతో పాటు కూడేరు పోలీసు స్టేషన్‌లో శుక్రవారం మూడు కేసులు నమోదు చేశారు. అనంతపురం టూటౌన్ పోలీస్ స్టేషన్లో లోకేష్ అనే వ్యక్తిపై, కూడేరు పోలీస్ స్టేషన్లో జె.లక్ష్మీనారాయణ, కె.చంద్రబాబుపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

‘జగనన్న ఆరోగ్య సురక్ష’ జయప్రదం చేయండి

కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని ఒంటిమిద్ది అర్బన్ హెల్త్ సెంటర్‌లో ఉదయం 9 గంటలకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటేశులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉష శ్రీచరణ్ హాజరవుతారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తప్పక హాజరుకావాలని సూచించారు.

వజ్రకరూరు: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపెయిన్ ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ విజయలలిత, సర్పంచు మోనాలిసా శుక్రవారం తెలిపారు. ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు.

శెట్టూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మండలంలో శనివారం ప్రారంభించనున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రఘురామరావు, డాక్టర్ వేణుకార్తీకేయ తెలిపారు. శుక్రవారం మండలంలోని చెర్లోపల్లిలో ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న సర్వేను మాజీ మండల కన్వీనర్ సోమనాథరెడ్డి అధికారులతో కలిసి పర్యవేక్షించారు. అనంతరం సచివాలయంలో వలంటీర్లు, ఆశా వర్కర్లతో సమావేశం నిర్వహించారు. 30న చిన్నంపల్లి, అక్టోబర్ 5న బచ్చేహళ్ళి, 6న అయ్యగార్లపల్లి, 11న కైరేవు, 13న లక్ష్మంపల్లి, 18న తిప్పనపల్లి, 20న చెర్లోపల్లి, 21న పెరుగుపాళ్యం, 26న యాటకల్లు, 31న ములకలేడు, నవంబర్ 1న చింతర్లపల్లి, 8న కనుకూరు గ్రామాల్లో ‘ఆరోగ్య సురక్ష’ కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు జ్యోతి, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలించి అధికారులు

బ్రహ్మసముద్రం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీఓ దాసానాయక్ , మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్‌కుమార్ సూచించారు. శుక్రవారం బ్రహ్మసముద్రం మండలంలోని భైరసముద్రంలో శనివారం నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఓ నందకిశోర్, హెల్త్ సూపర్‌వైజర్ రామలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పీ శైనీరెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు అంగన్‌వాడీలు, వలంటీర్లు , ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

ఉరవకొండ: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ చందాచంద్రమ్మ, ఎంపీడీఓ అమృతరాజ్ సూచించారు. శుక్రవారం స్థానిక ఎంపీపీ చాంబర్‌లో మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమానికి సంబంధించి వైద్య సిబ్బందికి ఆర్టీటీ కిట్లు, మెడికల్ సామగ్రిని ఎంపీపీ, ఎంపీడీఓ, మలేరియా సబ్ యూనిట్ అధికారి కోదండరామిరెడ్డి పంపిణీ చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ జగనన్న సురక్షతో ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

రాయదుర్గంటౌన్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మొదటి హెల్త్ క్యాంపు 30వ తేదీ శనివారం పట్టణంలోని భంభంస్వామి లేఅవుట్‌లోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు హాజరై జయప్రదం చేయాలన్నారు.

నేడు మెచ్చిరిలో ..

రాయదుర్గం రూరల్: మండలంలోని మెచ్చిరి వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లో శనివారం ఉదయం 9 గంటల నుంచి ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కొండయ్య, తహసీల్దార్ మారుతి శుక్రవారం తెలిపారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బెళుగుప్ప: మండలంలో శనివారం నుంచి జగనన్న సురక్ష ఆరోగ్య శిబిరాలు నిర్వహించనున్నట్లుని ఎంపీడీఓ రామచంద్ర శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం బెళుగుప్ప–2 సచివాలయం, అక్టోబర్ 3న ఎర్రగుడి, 4న దుద్దేకుంట, 6న అంకంపల్లి, 7న హనిమరెడ్డిపల్లి, 10న రామసాగరం, 11న తగ్గుపర్తి, 13న గుండ్లపల్లి, 17న గంగవరం, 19న శీర్పి, 21న కాలువపల్లి, 28న నరసాపురం గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. వైద్య శిబిరాల్లో మండల వైద్యాధికారులు కార్తీక్‌రెడ్డి, ప్రియాంకలతో పాటుగా స్పెషలిస్టు డాక్టర్‌లు పాల్గొంటారన్నారు.

వజ్రకరూరు: జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని . ఎంపీడీఓ విజయలలిత, సర్పంచు మోనాలిసా కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంఈఓ ఎర్రిస్వామి, డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్, హెచ్ఎం రంగప్రసాద్, గ్రామ కార్యదర్శి శ్రీధర్‌రావు ,ఎంపీహెచ్ఈఓ గురుప్రసాద్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లండి



మాట్లాడుతున్న మంత్రి కేవీ ఉషశ్రీచరణ్

కళ్యాణదుర్గం: ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందిన లబ్ధిని విస్తృతంగా తీసుకెళ్లాలని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ అన్నారు. స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జెడ్పీటీసీలు, ఎంపీపీలు, పార్టీ కన్వీనర్లు, జేసీఎస్ కన్వీనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ »ఎందుకు ఆంధ్రాకి జగనే కావాలి« అన్న నినాదంపై కూలంకషంగా వివరించారు. ప్రజా ప్రతినిధులు సైతం ఇదే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. చంద్రబాబు చేసిన స్కిల్ మోసాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. వైఎస్సార్‌సీపీ చేపట్టిన సంక్షేమ పథకాలే పార్టీకి బలం చేకూర్చేలా ప్రతి ఒక్కరూ పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనాలన్నారు. అనంతరం మంత్రి రాష్ట్రానికి జగనే సీఎం ఎందుకు కావాలనే నినాదంపై ప్రొజెక్టర్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల జెడ్పీటీసీలు, ఎంపీపీలు, మండల కన్వీనర్లు, జేసీఎస్ కన్వీనర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా మేరా ‘మట్టి.. మేరా దేశ్’

కళ్యాణదుర్గం/శెట్టూరు/ఉరవకొండ/విడపనకల్లు/కణేకల్లు: కళ్యాణదుర్గం పట్టణంలోని స్థానిక కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం గంధం శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మట్టిని సేకరించి కలశంలో ఉంచి జాతీయ నాయకులకు పూలమాలలు సమర్పించి పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. దేశ సంస్కృతిని కాపాడటం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మన దేశం...మన భూమి అంటూ విద్యార్థులు నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. శెట్టూరు మండలంలోని కేజీబీవీ పాఠశాలలో నిర్వహించిన మేరామేట్టి మేరా దేశ్ కార్యక్రమంలో ఎస్ఓ లలిత, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే ఉరవకొండలోని అంబేడ్కర్ ఎస్సీ బాలికల గురుకుల విద్యార్థినులు మేరా మట్టి మేరా దేశ్ ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎస్.సునీత ఆధ్వర్యంలో విద్యార్థినులు జాతీయ జెండాలు పట్టుకుని దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల ఫోటోలు ప్రదర్శిస్తూ, మట్టి కుండలతో భారీ ర్యాలీ చేపట్టారు. విడపనకల్లు మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కరణం సురేష్‌బాబు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కణేకల్లులో నిర్వహించిన నా భూమి- నా దేశం కార్యక్రమంలో మోడల్ స్కూల్ విద్యార్థుల, ప్రిన్సిపాల్ ఆదినారాయణప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఉరవకొండలో ర్యాలీ చేస్తున్న అధ్యాపకులు, విద్యారినులు

‘స్వచ్ఛతా హీ సేవ’లో భాగస్వాములు కావాలి



కౌన్సిల్ సమావేశంలో సమస్యలు ప్రస్తావిస్తున్న కౌన్సిలర్లు శ్రీలక్ష్మి, పద్మజ

రాయదుర్గంటౌన్: స్వచ్ఛతా హీ సేవ, స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులందరూ భాగస్వామ్యులు కావాలని మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి సూచించారు. కౌన్సిలర్లలో ఆధ్వర్యంలో అక్టోబర్ 1న ప్రతి వార్డులో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించాలన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప అధ్యక్షతన శుక్రవారం కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. తొలుత సమావేశ అజెండాలోని అంశాలను సిబ్బంది చదివి వినిపించారు. అజెండాలోని 14వ అంశాన్ని కౌన్సిల్ డిష్ గోవిందు అభ్యంతరం వ్యక్తం చేయడంతో సదరు అంశాన్ని వాయిదా వేసి దాదాపు రూ.30 లక్షల పైగా అభివృద్ధి పనులకు సంబంధించి అజెండాలోని అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. కమిషనర్ మాట్లాడుతూ అక్టోబర్ 1న స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా ప్రతి వార్డులోనూ మూడు చోట్ల కౌన్సిలర్ల ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమం నిర్వహించాలన్నారు. పారిశుధ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ప్రజలను భాగస్వాములు చేయాలన్నారు. అనంతరం జరిగిన జీరో అవర్స్‌లో పలువురు కౌన్సిలర్లు తమ వార్డుల్లో నెలకొన్న సమస్యలను అధికారులు, చైర్‌పర్సన్ దృష్టికి తీసుకొచ్చారు. 28వ వార్డు కౌన్సిలర్ గోవిందరాజులు మాట్లాడుతూ 60 అంగన్‌వాడీ సెంటర్ల ప్రతిపాదనలకు గాను ఏఏ వార్డుల్లో ఎన్ని సెంటర్లను జాబితాలో పొందుపరిచారో తెలియజేయాలని ఐసీడీఎస్ అధికారులను కోరారు. 15వ వార్డు కౌన్సిలర్ శ్రీలక్ష్మి, 11వ వార్డు కౌన్సిలర్లు శ్రీలక్ష్మి మాట్లాడుతూ వీధి దీపాలు, విద్యుత్ సమస్యలు పరిష్కరించాలన్నారు. కౌన్సిలర్ బండి అజయ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సిఫార్సుతో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.15 కోట్లకు డీపీఆర్ స్థానికంగానే డిపార్ట్‌మెంట్ ద్వారా ఇచ్చే అవకాశం ఉంటే నిధులు మిగులుతాయని, దీనిపై ఆలోచించాలని సూచించారు. 7 అంశాలను చేర్చి అత్యవసర సమావేశం కోసం అజెండాను సమావేశం దృష్టికి తీసుకురాగా ..ఎటువంటి సమాచారం లేకుండా అత్యవసర అజెండాను ఎలా తీసుకొస్తారని 4వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాసరెడ్డి అభ్యంతరం తెలుపడంతో వాయిదా వేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు శ్రీనివాస యాదవ్, వలిబాషా, మేనేజర్ ప్రసాద్, టీపీఓ మారుతిప్రసాద్, ఆర్ఓ కొండన్న, హౌసింగ్ ఏఈ జయచంద్ర, ఇన్‌చార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ జగదీష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

స్వామినాథన్ మృతి తీరని లోటు

ఉరవకొండ: ప్రముఖ వ్యవసాయ శాస్త్ర వేత్త, హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ మృతి రైతు లోకానికి తీరని లోటని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.చెన్నరాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయం వద్ద స్వామినాథన్ సంతాప సభ నిర్వహించారు. స్వామినాథన్ చిత్రపటానికి సీపీఐ మండల, పట్టణ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు.

పేదలకు బాసటగా వైఎస్సార్ బీమా



నగదు అందజేస్తున్న కాపు భారతి

రాయదుర్గంటౌన్: వైఎస్సార్ బీమా పథకం పేదలకు బాసటగా నిలుస్తోందని రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్‌పర్సన్ కాపు భారతి అన్నారు. పట్టణంలోని 15వ వార్డులో అనారోగ్యంతో మంజు(30) మృతి చెందాడు. వైఎస్సార్ బీమా కింద రూ.10 వేలు తక్షణ సాయాన్ని మృతుడి భార్యకు శుక్రవారం కౌన్సిలర్ శ్రీలక్ష్మితో కలసి కాపు భారతి అందజేశారు. బీమా కింద మిగతా రూ.90 వేలు నామిని ఖాతాకు జమ అవుతుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ వార్డు ఇన్‌చార్జ్‌లు గంగాధర్, కొలిమి ఆనంద్, సచివాలయ కన్వీనర్ బుజ్జి, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ‘జగనన్న భూహక్కు పత్రాల’ పంపిణీ

కూడేరు: మండలంలోని ఎంఎంహళ్లిలో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు రైతులకు ‘జగనన్న భూహక్కు పత్రాలు’ పంపిణీ చేయనున్నట్లు ఎంపీపీ నారాయణరెడ్డి శుక్రవారం తెలిపారు. కార్యక్రమానికి ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేస్తారన్నారు. రైతులు, పార్టీ నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

సంక్షిప్త వార్తలు

రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపిక

విడపనకల్లు: మండలంలోని కరకముక్కల జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు గురుమూర్తి శుక్రవారం తెలిపారు. నవంబర్ 13, 14 తేదీల్లో భీమవరంలో జరిగే రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో కె.కీర్తి, సి.అంజలి, డి.వంశీ, కె.గౌతమ్,బి.వీరేష్ పాల్గొంటారన్నారు. విద్యార్థులను ఫిజికల్ డైరెక్టర్ మంజునాథ, ఉపాధ్యాయులు, సర్పంచు రామాంజనరెడ్డి, ఎంపీటీసీ మల్లికార్జున, గ్రామపెద్దలు అభినందించారు.

1న ‘స్వచ్ఛతా హీ సేవ’

కూడేరు: మండలంలోని అన్ని పంచాయతీల్లో అక్టోబర్ 1న ‘ స్వచ్ఛతా హీ సేవ’ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఈఓఆర్డీ లక్ష్మీనరసమ్మ శుక్రవారం తెలిపారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు హాజరై విజయవంతం చేయాలని ఆమె కోరారు.

సీసీ రోడ్ల నిర్మాణం ప్రారంభం

వజ్రకరూరు: మండలంలోని ఎస్ఎస్‌పీతండా గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు శుక్రవారం ప్రారంభించారు. పనులను సర్పంచు కవితాబాయి పర్యవేక్షించారు. రోడ్డు పనులు ప్రారంభమవడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వై.విశ్వేశ్వరరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

బావిలో పడి వృద్ధుడి మృతి

కళ్యాణదుర్గం: మండల పరిధిలోని దురదకుంట గ్రామానికి చెందిన వన్నూరప్ప (81) అనే వృద్ధుడు ప్రమాదవశాత్తూ బావిలో పడి మృతి చెందారు. పోలీసుల వివరాల మేరకు... వన్నూరప్ప బ్రహ్మయ్యస్వామి భక్తుడు. దినచర్యలో భాగంగా రోజూ ఉదయం గ్రామ సమీపంలోని బావి వద్దకు వెళ్లి స్నానం చేసి వచ్చేవారు. ఈ క్రమంలోనే శుక్రవారం ఉదయం స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తూ బావిలో పడి మృతి చెందారు. మృతునికి భార్య వన్నూరక్క, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అందరికీ వివాహాలు అయ్యాయి. కళ్యాణదుర్గం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

హెచ్చెల్సీలో గుర్తు తెలియని మృతదేహం

బొమ్మనహాళ్: మండలంలోని ఉంతకల్లు గ్రామ సమీపంలో హెచ్చెల్సీ ప్రధాన కాలువలో 113-500 కిలోమీటర్ ప్రాంతంలో శుక్రవారం మధ్యాహ్నం గుర్తు తెలియని అనుమానాస్పద శవం తేలింది. చేతులు, కాళ్లను తాడుతో కట్టేసి కాలువలోకి పడేసి ఉంటారని స్థానికులు అనుమానిస్తున్నారు. అయితే ఎవరూ పట్టించుకోకపోవడంతో మృతదేహం కాలువలో ముందుకు కొట్టుకుపోతోంది. కర్ణాటకలోని బళ్లారి ప్రాంతానికి చెందిన వ్యక్తి అయి ఉంటాడని స్థానికులు చెబుతున్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం



జేసీ కేతన్‌గార్గ్‌కు సమస్యలు విన్నవిస్తున్న ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు

కంబదూరు: సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జేసీ ఆధ్వర్యంలో ‘జగనన్నకు చెబుదాం’ మండలస్థాయి ప్రజా‘సుసమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ప్రజల సమస్యలకు పారదర్శకంగా నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఏ ఒక్క దరఖాస్తు పెండింగ్‌లో ఉండకూడదని అర్జీదారులందరూ సమస్య పరిష్కారం ద్వారా సంతృప్తి చెందాలని తెలిపారు.

అర్జీలలో కొన్ని..

- కంబదూరు చెరువు కంపచెట్లతో నిండిపోవడంతో ఆయకట్టు భూమిని నీరు సరఫరా కావడం లేదని, తూములను బాగు చేసి ఆయకట్టు రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, జెడ్పీటీసీ గుద్దెళ్ళ నాగరాజు, వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్ తదితరులు జేసీకి విన్నవించారు. అలాగే మండలంలో నాడు–నేడు కింద ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న పనులు సిమెంట్ కొరతతో నిలబడిపోయాయని వెంటనే సిమెంట్‌ను సరఫరా చేయాలని కోరారు. కంబదూరు మండలంలో చాలా మంది రైతులకు అప్పట్లో డీ పట్టాలను మంజూరు చేసిందని అయితే కొంత మంది రైతులకు 1బీ మాత్రమే వస్తోందని అడంగల్ రాకపోవడంతో రెన్యూవల్ సమయంలో బ్యాంకర్లు ఇబ్బందులు పెడుతున్నారని సమస్యకు పరిష్కారం చూపాలన్నారు.
- మండలంలోని ములకనూరు పంచాయతీలో గత టీడీపీ ప్రభుత్వంలో ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ కింద దళితులకు మంజూరైనా రుణాలను టీడీపీ నాయకులు పక్కదారి పట్టించారని దీనిపై విచారణ చేసి పేదలకు న్యాయం చేయాలని వైఎస్సార్‌సీపీ యువజన నాయకుడు కదిరిదేవరపల్లి హనుమంతరాయుడు జేసీకి విన్నవించారు. వీటితో పాటు కార్యక్రమంలో ప్రజల నుంచి 107 అర్జీలు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ నిశాంత్‌రెడ్డి, పీఆర్ ఎస్ఈ భాగ్యరాజ్, డ్వామా, డీఆర్‌డీఏ పీడీలు, వేణుగోపాల్‌రెడ్డి, నరసింహారెడ్డి, ఏపీఎంఐపీ పీడీ ఫిరోజ్‌ఖాన్, స్పందన తహసీల్దార్ వాణిశ్రీ , తహసీల్దార్ నయాజ్ అహ్మద్, ఎంపీడీఓ సుధాకర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.